వర్షం సన్నగా పడుతోంది. ఆ మాత్రపు జల్లును యెవ్వరూ లెఖ్ఖచేయకుండా ఎవరి పనులలో వారు మునిగారు. వాతావరణం చల్లగా వుంది. ఎండలో వేడెక్కిన భూమి వర్షానికి చల్లబడింది. సునంద కిటికీలో కూర్చొని ముందుగా వున్న యింటి వైపు తదేకంగా చూస్తోంది.

"అమ్మాయి నందా ఇదిగో ఇది త్రాగమ్మా" అంటు సుమిత్రమ్మగారు సునంద దగ్గరికొచ్చి గ్లాసు అందించారు.

"ఏం చేస్తున్నావిక్కడా?"

తల్లి ప్రశ్నను వినిపించుకోకుండా తిరుగు ప్రశ్న వేసింది సునంద.

"ఏవిటే ఇది?"

"షర్బతమ్మా, నిమ్మకాయ ఒకటుంటె, కాస్త పంచదార కలిపి చేశాను." అంటూ కిటికీలో నుండి బైటికి చూసింది. ఇంటి ముందు రోడ్డుపై యెవ్వరూ కనుపించలేదు.

"ఏం చేస్తున్నావ్? ఏం లేదుగా" అంటూ లోనికెళ్ళి పోయింది సుమిత్రమ్మ.

సునంద యింటి ముందు వున్న గది వైపు చూస్తూ కూర్చుంది. ఆమె అతని గూర్చే ఆలోచిస్తున్నది. అతని గూర్చి రోహిణి చెప్పింది విన్న దగ్గరి నుండి అతనితో మాట్లాడాలనుకుంటు వ్నది. కాని ఎలా?

అతను చాలా మంచివాడు. తలవంచుకొని తన పనేదో తను తప్ప దిక్కులు చూడడు. పాపం కుంటివాడైనా బాగానే వుంటాడు. రోహిణి చెప్పిన దాని బట్టి అతనికి 'నా' అనేవారు ఎవ్వరూ లేరట. ఒంటరి జీవితంట. తను అతనితో

మాట్లాడాలనుకున్నా ఎలా మాట్లాడగలదు? అతనేమనుకుంటాడు?

రోజా అతనే వండుకుంటాడుట. ఒకసారి ధైర్యం చేసి మాట్లాడాలని చూసింది. కాని ఎలా మాట్లాడగలదు? అతనే మనుకుంటాడు? కాని ఎందుకో పలుకరించే ధైర్యం లేకపోయింది.

వర్షం కాస్త పెద్దదైంది.

సునంద లేచి రీడింగ్ రూంలోకి నడిచింది. టేబుల్‌పై వున్న నవల తీసింది. ఈజీచేర్‌లో కూర్చొని మొదటి పేజి త్రిప్పింది. అందులోని మొదటి రెండు లైనులు చదివినా అర్థం కాలేదు. ఆలోచనలు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. సమయం గడపాలంటే ఏదో ఆలోచనలతోనే గడపాలి. అందుకే మెల్లిగా కళ్ళు మూసుకుంది.

"గది అద్దెకివ్వబడును" అని యాడాదికి పైగా ఖాళీగా వున్న గది రెండు నెలల క్రితం వరకు ఖాళీగానే వుండిపోయింది. దయ్యాల కొంపగా ప్రసిద్ధికెక్కటంతో ఆ గదిని ప్రవేశించే ధైర్యం ఎవరికీ లేకపోయింది. రెండునెలల క్రితం ఒక సాయింకాలం తను కిటికీలో కూర్చొని నవల చదువుతోంది. అప్పుడు యింటి ముందుగా వో రిక్షా వచ్చి ఆగింది. అందులోంచి అతను దిగాడు. అతను ఎవరో, ఎక్కడికొచ్చాడో అర్థంకాక తికమక పడింది తను.

అతను రిక్షాలోని సూట్‌కేసు, పెట్టెతో దిగాడు. ఇంటివారమ్మాయి రోహిణి ఆ గది తలుపు తాళాలు తెరవటంతో అతను తన సామాతో గది ప్రవేశించాడు. అతనికి అది దయ్యాల కొంపని తెలియదు కాబోలు. అతను గబగబా మామూలు వ్యక్తిలా నడుస్తూ గదిలో కెళ్ళాడు. అతనికి చెక్కకాలు వుందిట! రోహిణే చెప్పింది. అతనితో చనువుగా ఉంటుందిట. అతను తనకు 'అన్నయ్య' లేని కొరత తీరుస్తున్నాడట.

"మరి ఆయన్ని ఆ దయ్యాల కొంపలో ఉంచావేం?" అడిగింది రోహిణిని తను.

"నేనూ మొదట్లో వద్దన్నాను. ఎన్నో కథలు కల్పించి కూడా చెప్పాను. ఆయన తేలిగ్గా నవ్వేసి, అటువంటి భయాలు నాకేవీ లేవు నేను దయ్యాలంటె నమ్మను. నేనో ప్రత్యేక పని మీద వచ్చాను, ఆ పని అయిపోగానే వెళ్ళిపోతాను, దానికి మీ సహాయం కూడా కావల్సి వుంటుంది, అన్నాడు, మరి నన్నేం చేయమంటావ్?" అంది రోహిణి తన తప్పేమీ లేనట్లు.

"ఆయనేం చదివారు?" అంటూ తను రోహిణిని రోజా ప్రశ్నించింది.

"ఆయన ఇంజినీరింగ్ పాసైయ్యారట, పాపం మిషన్‌లో కాలు యిరుక్కొని పోయిందిట." అంటూ రోహిణి జాలిగా మొహం పెటింది.

"పోని రోహిణి అతన్ని నాకు పరిచయం చేయరాదూ?" అనాలనుకొని అనలేకపోయింది.

ఒకసారి అమ్మ దగ్గర అతని ప్రస్తావన తెస్తే "నీ కెందుకే ఆ కుంటి వెధవ సంగతి" అంటూ మాటలు మార్చింది. ఎప్పుడు అతని ప్రస్తావన తెచ్చినా అమ్మ మాటలు మార్చేది.

ఒకసారి తను, రోహిణి మేడ మీద కూర్చొని ఏదో మాట్లాడుకుంటుండగా అతను గది తలుపుకు తాళం వేసి ఎటో వెళ్ళిపోయాడు. రోహిణి అతన్ని చూసి అంది. "అతని పేరు శ్రీధరట. ఆగదిలో వుండటానికో ప్రత్యేకమైన కారణం వుందిట. అది ఎంత చెప్పమన్నా చెప్పడు. చాలా విచిత్రమైన వ్యక్తే అతను." అంది.

రోజా అతన్ని అదే సమయానికి రోడ్డుపై చూసేది తను. ఎందుకో అతనంటె అభిమానం ఏర్పడింది. బహుశా రోహిణి చెప్పే విషయాలే దానికి కారణం కావచ్చు.

రోహిణి బలవంతంపై ఒకసారి అతను స్నానానికని వెళ్ళినప్పుడు అతని గదిలో కెళ్ళింది. అతని గది అందంగా అలంకరించబడి వుంది. అతని చెక్కకాలు మంచం కోడుకు ఆనించి వుంది. దాన్ని చూడగానే తన మనసు చివుక్కుమంది. దేవుడు నిర్దయుడు మంచివారికే కష్టాలు తెస్తాడు, అనుకొంది మనసులో.

అతని ఫోటో గోడకు తగిలించి వుంది. ఎందుకో అతనంటె ఒక సద్భావం తనలో ఏర్పర్చుకున్నది. "రోహిణి', అతనేం చేస్తుంటాడే ఎప్పుడూ." అడిగింది, అతని నిత్యకృత్యాల గూర్చి తెలుసుకోవాలని. "అన్నట్లు చెప్పటం మరిచాను అతను కథలు కూడా వ్రాస్తాడే." అంది రోహిణి

ఇంతలో ఏదో అలికిడి అవ్వగానే ఇద్దరు బైటికి వెళ్ళిపోయారు.

ఆలోచనల్లో సునందకు తల భారంగా వున్నట్లనిపించి కళ్ళు మూసుకొని నిదురపోయింది.

* * *

ఉలిక్కిపడి లేచింది సునంద. కళ్ళు నులుముకొంటూ చుట్టూ చూసింది. ఎవ్వరు కనుపించక పోయేసరికి లేచి ఒళ్ళు విరుచుకొని ఆవలించి కిటికీ వైపు చూసింది.

ఆకాశంలో మబ్బులు దటంగా అల్లుకొన్నాయి. వర్షం పెద్దగా పడ్తోంది. మెల్లిగా ముందు గదిలోని కిటికీ వైపు నడిచింది.

బహుశా 'మగత నిదుర' పటినట్లుంది. అందుకే ఒళ్ళంతా భారంగా వుంది. ముందు గదివైపు చూసింది. వేసిన తలుపులు వేసినట్లే వున్నాయి. టైం చూసింది. రెండైంది. అతను ఇంకా తలుపులు తెరువలేదు. రోజా ఈవేళకి తెరిచేవాడే! ఆశ్చర్యపోయింది సునంద.

వర్షానికి యింటి ముందు నీరు కాల్వలు కటింది. చెదిరిన జుటు సవరించుకొని జడ నల్లుకొంటూ వంటింట్లోకి నడిచింది.

"నందా మొహం కడుక్కొని రామ్మా 'టీ' ఇస్తాను." అంటూ సుమిత్రమ్మగారు 'టీ' గిన్నె క్రిందికి దించారు.

మొహం కడుక్కొని తల్లి ముందు పీట వేసుకొని కూర్చున్నది నంద.

"అమ్మా పాపం ఆయన మంచి వారటనే."

"ఎవరే?"

"ఆయనే శ్రీధర్ గారు."

"అమ్మాయి, అస్తమానం వాడి గూర్చే ఆలోచిస్తావేమే, చూడుతల్లి అటువంటి వారి గూర్చి ఆలోచిస్తే వున్న సమయం వృధా అవుతుంది. చూడమ్మా ఇవాళ్ళ ఏదో రాముడి గూర్చి సినిమా వచ్చిందిట, వెళ్దావే?" అంటూ మాట మార్చటంతో సునంద నిరుత్సాహ పడింది.

"నందా" అంటూ రోహిణి పిలవటంతో లేచి ముందు గదిలోకి నడిచింది నంద.

"నీతో ఒక ముఖ్యవిషయం చెప్పాలి మేడ మీది కెళ్దామా?" అడిగింది రోహిణి.

"పద" అంది నంద.

ఇద్దరూ మేడ నెక్కారు.

"పాపం అతనికి బాగా జ్వరం వచ్చిందే నందా?" అంది రోహిణి.

"ఎవరికే" అంది సునంద సగం అర్థం చేసుకొని.

"అతనికే శ్రీధర్‌కి. పాపం భోజనం చేయకుండా పడుకొనున్నాడు. నేను జావ కాచి యిచ్చాను. పాపం త్రాగుతూ కన్నీళ్ళు పెటుకున్నాడు. "ఎవరూ లేని నాపై ఎందుకు చెల్లీ నీకింత జాలి." అంటూ తనతో అనేసరికి నిజంగా ఎంత బాధపడ్డానో" అంది రోహిణి.

తన హృదయాన్నెవరో కెలుకుతున్నట్లనిపించింది సునందకు.

"నందా నీవు రావే, పాపం అతను ఒంటరిగా ఎప్పుడూ బాధపడ్తుంటాడు. కాసేపైన మనం మాట్లాడితే సమయం గడుస్తుంది. వస్తావా?" అడిగింది రోహిణి.

"ఇప్పుడేనా? అమ్మ చూస్తే కోప్పడుతుంది."

"మా యింటికి రా, లోపలి తలుపు నుండి అతని గదిలో కెళ్దాం, అప్పుడెలా తెలుస్తుందేం మీ అమ్మకు?" అంది రోహిణి సునందను బలవంతం పెడ్తు.

"కాసేపాగి వస్తాలేవే ఇప్పటికి వెళ్ళు." అంటూ సునంద అనటంతో ఇద్దరూ ఏవో యితర విషయాలు మాట్లాడుకొని విడిపోయారు.

అరగంట గడిచాక సునంద అందంగా అలంకరించుకొని తల్లితో చెప్పి రోహిణి ఇంటి వైపు నడిచింది.

ఇద్దరు శ్రీధర్ గదిలో కెళ్ళారు.

వార్ని చూడగానే శ్రీధర్ లేచే ప్రయత్నం చేస్తు "రండి కూర్చొండి" అన్నాడు.

"కూర్చోవే" అంది రోహిణి అతని ముందుగా ఒక కుర్చీని లాగుతూ.

సునంద కుర్చీపై కూర్చున్నది.

"ఈమె పేరు సునంద" అంది రోహిణి పరిచయ వాక్కులా.

"తెలుసు." అన్నాడతను చిరునవ్వుతో.

సునంద ఆశ్చర్యపోయింది.

"అన్నయ్యా ఈమెతో మాట్లాడుతూండు యిప్పుడే వస్తాను" అంటూ రోహిణి గది దాటి వెళ్ళిపోయింది.

సునంద తలవంచుకొని కూర్చుంది.

"మీరేమయినా చదువుతున్నారా?" అడిగాడు శ్రీధర్ మౌనం భంగం చేస్తూ.

"లేదు." అంది క్షణం అతని వైపు చూస్తూ.

"ఎంతవరకు చదివారు?"

"ఎసెల్సీ పాసైయాను." అంది తలదించుకొని.

"మీ గూర్చే రోహిణి నాకు తరుచుగా చెబుతూంటుంది."

"................................."

"మీరు నవలలు చదువుతారా?"

"ఊ" నన్నట్టు తలూపింది సునంద.

"మీకు ఎవరి నవలలు నచ్చుతాయి?" ప్రశ్నించాడు. ఏ ఇతర విషయం చర్చించటానికి దొరక్క.

"ఎవరి పంటె ఏం చెప్పను? దుఃఖాంతం అంటె నాకిష్టం." అంది ఏదో అభిప్రాయం తప్పకుండా చెప్పాలని.

"నవలలే నిజమయితె...", దగ్గు తెర అడ్డం రావటంతో అతను ఉక్కిరిబిక్కిరైయ్యాడు. సునంద గాభరా పడింది.

ఇంతలో రోహిణి వచ్చింది.

"ఏం జరిగిందన్నయ్యా?"

"ఏవీ లేదమ్మా." అంటూ ఆయాసపడ్తూ అన్నాడు.

"ఏం జరిగిందే?" అంది సునంద నుద్దేశిస్తూ.

"దగ్గుతెర అడ్డం వచ్చిందే." అంది నిజాన్ని చెబుతూ.

"నాతో అబద్దం ఆడుతావేం అన్నయ్యా?" అంది రోహిణి.

శ్రీధర్ చిరునవ్వు నవ్వాడు.

సునంద కూర్చున్న గంటసేపు మౌనవ్రతం

మగత

పటినట్లు నిశబ్దంగా కూర్చొని తరువాత ఇద్దరి దగ్గరా సెలవు పుచ్చుకొని వెళ్ళిపోయింది.

కొన్ని సంఘటనలు విచిత్రంగా జరుగుతాయి. ఒకోసారి అది జరిగేదాకా జరుగుతాయనిపించదు. అందుకే ఓ సామెత కూడా వుంది. పెళ్ళొచ్చినా కక్కొచ్చినా ఆగదు అని.

సునంద వివాహం నిశ్చయం అయింది. సుమిత్రమ్మ గారి ఆనందానికి అవధులు లేకపోయాయి. ఆమె తన కూతురు అనుభవించబోయే ఐశ్వర్యాన్ని వూహించి ఆనందంతో పొంగిపోతోంది. ఔను మరి. సంతానం సుఖంగా వుంటె ఏ తల్లి సంతోషించదు?

"సునందా, అమ్మాయి నందా!" పెద్దగా కేకేసారు సుమిత్రమ్మగారు.

"ఏవిటే" అంటూ వచ్చింది సునంద.

"అమ్మాయి అదృష్ట వంతురాలివే తల్లి." అంది ఆమె. తల్లి ధోరణి అర్ధంకాక ఆశ్చర్యపోయింది సునంద.

"నీకు తగిన వరుడు దొరికాడే. మీనాన్న నీకు వివాహం నిశ్చయించారు."

"ఏవిటీ నాకు పెళ్ళా"?

"అవునే నాన్నగారు మాట్లాడి వచ్చారు. ఫారెన్ రిటర్న్డట. నెలకు వెయ్యిరూపాయిల జీతంట, ముహూర్తం కూడా నిశ్చయం అయింది" అన్నారామె సునంద ఆనందంతో పొంగిపోతుందనుకొని.

"అమ్మా నన్నడగకుండా నాపెళ్ళి ముహూర్తం నిశ్చయిస్తారా?" అంటూ బాధగా ప్రశ్నించింది.

"అదేవిటే సంతోష పడ్తావనుకుంటె ఎందుకలా మాట్లాడుతావ్"?

"అదికాదే.............."

"ఏదికాదే, నీకేవీ తెలియదు, నువ్వూరుకో" అంటూ అక్కడి నుండి గబగబా నడిచి వెళ్ళిపోయింది.

సునంద ఏదో ఆలోచిస్తూ కూర్చుండి పోయింది.

* * *

"జరిగింది వింటె నాగూర్చి నీకు అర్ధమవుతుంది సునందా. అసలీ సమయం కోసమే నేను ఇన్ని రోజులు వేచి వున్నది". శ్రీధర్ సునంద కళ్ళల్లోకి సూటిగా చూస్తూ చెప్పుకొని పోతున్నాడు.

ఆమె అతని వైపు రెప్పార్పకుండా చూస్తోంది.

"నేను మా తలితండ్రులకు ఏకైక సంతానాన్ని. అందుకే నన్ను అతిగారాబంగా చూసేవారు. మాయింటికి అతిధులు ఎక్కువగా వచ్చేవారు కాదు. నాకు తెలిసిన బంధువు మా మావయ్య ఒక్కడే. ఆయన కూడా వ్యాపార రీత్యా వస్తూ వెళ్తూ ఉండేవాడు. ఆయన దగ్గరకూడా నాకు చనువు ఏర్పడింది. ఆయన నన్నెంతో ప్రేమగా చూసేవాడు.

"వాడంటే ఎందుకంత ముద్దన్నయ్యా నీకు?" అంటూ అమ్మ ఒకసారి అడిగింది.

"వాడేనే నా అల్లుడు" అంటూ నవ్వేవాడు.

"ఒరే శ్రీ, బుజ్జిని చేసుకుంటావురా?" అనేది అమ్మ పెళ్ళంటే తెలియని ఆ వయసులో. "వో" అంటూ తలూపే వాడిని. అమ్మ సంబర పడేది.

నాకు పదవ సంవత్సరం ప్రవేశించింది. నాకు దురదృష్ట ఘడియలు ప్రారంభమైయ్యాయి. ఒక రోజు కారు ఆక్సిడెంటులో మా అమ్మకు నాన్నకు బలమైన గాయాలు తగిలాయి. వారు ప్రాణాలపై ఆశలు వదులుకున్నారు. మా మావయ్య అప్పుడు అక్కడే వున్న కారణాన ఆయనను పిలిచి నాకు నాఆస్తికి గార్డియనుగా చేసి వారు కళ్ళు మూశారు. మావయ్య నన్ను అదే యింట్లోవుంచి కొందరు నౌకర్లను నియమించి వారానికోసారి వచ్చి నాక్షేమ సమాచారాలు తెలుసుకుంటుండేవాడు. నేను చదివి ఇంజినీర్నైయ్యానంటే ఆయనే కారణం. నేను పాసైన రోజు ఆయనెంతో సంతోషించారు. ఆయన నాకో పెద్ద ఫ్యాక్టరీలో వుద్యోగం యిప్పించారు.

"మావయ్యా బుజ్జిని చూపించవా?" అంటూ అనేకసార్లు అడిగాను.

"మీ అత్తయ్యకు కావల్సింది పూర్తికాగానే తీసుకెళ్తాను బాబు." అనేవాడు. ఆమాటల్లోని అంతర్యం అర్ధం కాకున్నా, బుజ్జిని వూహించుకుని తృప్తి పడేవాడిని.

ఒకసారి నాకాలు మిషన్‌లో ఇరుక్కొని విరిగి పోయింది. నెలరోజులు స్పృహ లేకుండా ఆసుపత్రిలో పడ్డాను. మావయ్య సంగతి నాకేమి తెలిసేది కాదు. ట్రీట్‌మెంట్ పూర్తికాగానే చెక్కకాలు సంక్రమించింది. అప్పట్లో నేనంటే నాకే అసహ్యం మనిపించేది. చచ్చిపోవాలని చేసిన ప్రయత్నాలన్నీ వృధా అయిపోయేవి."

అతను స్వేద బిందువులతో తడిసిముద్దైయాడు, చెప్పటం ఆపలేదు. సునంద కళ్ళనుండి నీరు బుగ్గలమీదికి జారి చారిక లేర్పరిచాయి.



కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ - సికింద్రాబాదు - మధురై
బరహంపురం - బెంగుళూరు

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5-50.

(1) కొక్కోకశాస్త్రము (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయగండి.

SULEKHA TRADERS.
(WAT-7) Beat No. 13. Aligarh.

నెలకు రు.10/- వంతున మాత్రమే చెల్లించి, తేలికగా ఆల్ వరల్డ్ ట్రాన్ సిస్టర్ పొందండి. ప్రపంచ ఖ్యాతి గల 'వరల్డ్ వాయిస్' పోర్టబుల్ 3 బ్యాండ్ జపాన్ మోడల్ ప్రతి గ్రామం లేక పట్టణమునకు పంపవచ్చును. వేడ్రే వ్రాయండి.



ALL WORLD AGENCY
Kalyanpura, Delhi-6.

మగత

రోహిణి నిశబ్దంగా పైన కాలచక్రంలా తిరుగుతున్న ఫ్యాను కేసి చూస్తోంది. అవును మానవ జీవితాల్లో జరిగే కొన్ని సంఘటనలు తల్చుకుంటే ఎవరి గుండె కరగదు?

"చివరికి విసిగి యిల్లు చేరాను. కాని దురదృష్టం నన్ను వదల్లేదు. మావయ్య ఇల్లు అమ్మేశాడట. తల తిరిగినట్లనిపించింది. చేతిలో డబ్బులేని నేను ఏమీ చేయలేక ఫ్యాక్టరీ యజమానిని ఆశ్రయించాను. ఆయన జాలి తలచి ఐదువేల రూపాయిల చెక్కు వ్రాసి మావయ్యపై కేసు వేయమన్నాడు. అందుకే బైల్దేరి వచ్చేశాను. ఆయనను కలిసాను విడిగా, ఎందుకంటే మాఅత్తయ్య తత్వం నాకు బాగా తెలుసు.

ఆయన నన్నూ నా పరిస్థితిని చూసి జాలిపడి 'నాయనా నీవే చెప్పు నీకు నా కూతురునిచ్చి వివాహం చేస్తే అది సుఖపడుతుందా? దాని పూహలు, దానికున్న అభిప్రాయాలు ఎటువంటివో? దాని కిష్టం లేకుండా దాన్ని నీకిస్తే నిన్ను సుఖపెట గలదా? అందులో నీ అత్తయ్య సంగతి నేను వేరే చెప్పక్కర్లేదు. నామీద కేసు వేసావు, ఫరవా లేదు, నీదీ న్యాయమే వప్పుకుంటాను. ఇదంతా నేను చేస్తున్నానంటే మీ అత్తయ్య ప్రోద్బలమే. నన్ను క్షమించు నాయనా" అంటూ గబగబా వెళ్లిపోయాడు.

ఆయన్ని చూసి నవ్వుకున్నాను. లోకంలో ఇటువంటివారు కూడా వుంటారా భగవాన్ అనుకొని. బుజ్జిని చూడాలన్న కాంక్ష అధికం అయింది. అందుకే మావయ్య ఇంటిముందు గది అద్దెకు తీసుకున్నాను, ఇంటమ్మాయి రోహిణి ద్వారా నిన్ను పరిచయం చేసుకున్నాను బుజ్జి." అన్నాడు. శ్రీధర్ సునంద కళ్ళల్లోకి చూస్తూ.

ఆమె చెక్కిళ్ళు కన్నీటితో నిండి పోయాయి. అతన్నే చూస్తోంది.

"సునందా చూశావా లోకం ఎటువంటిదో? మావయ్య నాకెంత అన్యాయం చేశాడో? కుంటివాడ్ని ఎలా బ్రతుకుతాననుకున్నాడో నీవే చెప్పు. నాకు 'నా' అనతగ్గ మావయ్య నన్ను అన్యాయం చేస్తే ఎలా బ్రతకాలి?" అతని కళ్ళల్లోని నీరు కళ్ళలో నిలువలేక పోయాయి.

సునంద లేచి గబగబా వెళ్ళిపోయింది.

శ్రీధర్ ఖాళీకుర్చీని చూసి పిచ్చిగా నవ్వుకున్నాడు.

* * *

పెళ్లి పందిరి ఘనంగా వేశారు. 'వెంకటేశ్వరరావుకు సునందకు వివాహం' పిచ్చిగా నవ్వుకున్నాడు. శ్రీధర్ కిటికీలో నిలబడి అలంకరణలను చూస్తూ. సునంద వివాహం గొప్పవాడితో జరుగబోతోంది. ఆమెను చూడాలనుకున్నాడు, చూశాడు. ఆమె సుఖాన్ని మించి తను ఏం కోరగలడు? సునంద జీవితంలో మరిచిపోని పెళ్ళికానుక యివ్వాలి. తన జీవితం ఎలాగూ ఏడారి బాటైంది. ఆమె సుఖాన్ని మించి తను కోరదగింది మాత్రం ఏముంటుంది?

సునంద అందంగా వుంది. తనకు కాకుండా చేశాడు భగవంతుడు.

ఇంటిముందు పచ్చని తోరణాలతో అందమైన రంగుల బల్బులు పెట్టారు. శ్రీధర్ కిటికీ చువ్వల్ని వదిలి వెనక్కు తిరిగాడు.

సునంద తలవంచుకొని వుంది.

"నందా" అన్నాడు ఆశ్చర్యంగా.

"నీతో ముఖ్యవిషయం మాట్లాడటానికి వచ్చాను." ఆమె బుగ్గలపై నిలబడిన నీటిబిందువుల్లో ఆమె బాధనంతా దాచుకున్నట్లున్నది. అతను ఆమె వైపు చూస్తూండి పోయాడు.

"బావా నీకీ పెళ్ళిజరగటం ఇష్టమేనా?" అడిగింది తలవంచుకొనే?

అతను నిశబ్దంగా వుండి పోయాడు.

"బావా నేనంటే నీకెటువంటి అభిప్రాయముంది?"

అతను నిశబ్దంగా వుండి పోయాడు.

"నీవంటె నాకు గౌరవమే కాదు. ప్రేమ కూడా వుంది బావా."

అతను ఏమీ మాట్లాడలేదు.

"బావా నిన్ను చూడకుండా వుండలేక పోతున్నాను. నీకూ తోడు కావాలి. నాకా అదృష్టం కలిగించాలని ప్రార్థిస్తున్నాను. నాన్నగారు, అమ్మా నీకు చేసిన అన్యాయాన్ని క్షమించు బావా!" అంది అతని దగ్గిరిగా జరుగుతూ.

అతను మవునంగా వుండిపోయాడు.

"నవ్వర్థం చేసుకోనుంటావు, ఇవాళ రాత్రి నా వివాహం. నేను నిన్ను వదిలి వెళ్ళాల్సివుంటుంది, అలా కాకుండా నన్ను నీవొక్కడివే రక్షించ గలవు బావా."

అతను ఆలోచిస్తున్నాడు.

ఒకోసారి జరుగదనుకున్నది జరుగుతున్నప్పుడు మానవుడు మూగవాడై పోతాడు. ఆనందంలో ఏదీ మాట్లాడలేడు. అటువంటి పరిస్థితుల్లో శ్రీధర్ మవునంగానే వుండిపోయాడు.

"బావా నీవు పరాయి వాడవుకాదు. ఆలోచించు." అంది అతని చేతిని పట్టుకొని.

శ్రీధర్ ఆలోచిస్తున్నాడు.

"బావా రాత్రి తప్పించుకుని వచ్చేస్తాను. యిద్దరం ఎక్కడికైనా వెళ్ళిపోదాం వద్దనకు బావా?' అంది అతని నూపుతూ.

అతను నిశబ్దంగానే వుండిపోయాడు.

"బావా మవునం అంగీకారమేగా?"

"నందా లోకం ఏమ్మనంటుందో తెలుసా?"

"ఫరవాలేదు. నా ఆనందం నా బావ ఆనందం కోసం ఏమాటైనా భరించగలను." అంది సునంద దృఢ విశ్వయంతో.

"నందా నేను కుంటివాడ్ని.........."

"ఏవిటామాటలు బావా ఆమాటలనేకంటే నన్ను..............."

"నందా క్షమించు" అతను నిశబ్దంగా వుండి పోయాడు.

"బావా నీతో జీవనంకు మించి నేనేమీ కోరను.

"ది గుర్తిస్తే చాలు, బావా. నేను చెప్పింది మరిచి పోవుకదూ. ఎక్కడికైనా వెళ్ళిపోదాం." అంటూ అతని సమాధానాన్ని ఆశించకుండా గబగబా వెళ్ళిపోయింది.

శ్రీధర్ ఆలోచిస్తూ వుండి పోయాడు.

*　　　*　　　*

పెళ్ళిపందిరి సన్నాయి శబ్దంతో నిండిపోయింది సునంద పెళ్ళికూతురిలా అలంకరింపబడింది. నీలివర్ణం పట్టు చీర అదేరంగు జాకెటు పై సన్నటి జరీలతో డిజైను, పసుపురంగు పారాణి, చేతులకు రాళ్ళగాజులు, నుదిటున ఎర్రటిబొట్టు, బుగ్గన నల్లటి కాటుక చుక్క, పొడుగాటి పూలజడ, మెడలో రవ్వల నెక్లెస, కళ్ళకు తీర్చి దిద్దిన కాటుక, నీలివర్ణంతో గులాబిరాళ్ళు పొదిగిన ముక్కుపుడక పాలరాతి శరీర ఛ్ఛాయ, కనుల కింపుగా వుంది ఆమె విగ్రహం. అలంకరణ పూర్తికాగానే సునంద లేచింది.

"కూర్చోవే తల్లీ బైటికెళ్తే దిష్టి తగులుతుందే' అంటూ బలవంతంగా కూర్చోబెట్టిందో ముత్తైదువ.

"అత్తా కాఫీ" అంది సునంద తప్పించుకునే నెపంతో.

"అబ్బ చంపుతున్నావే పిల్లా!" అంటూ ఆమె బైటికెళ్ళిపోయింది. సునంద లేచి దొడ్డిదారినటే శ్రీధర్ గది జేరింది.

గదితలుపులు తెరచి లోపలికి తొంగి చూసింది సునంద.

లోపల బావ కనుపించలేదు.

గది ఖాళీగావుంది, గది మధ్యగా ఒక కాగితంవుంది.

సునంద గుండెల్లో రైళ్ళు పరిగెత్తినట్లైంది. కాగితం అందుకొని మడత విప్పింది. అందులో.....

"బుజ్జీ,

అసమర్థుడినని నన్ను నిందించకు. బాగా ఆలోచించాను. నాగూర్చి ఆలోచిస్తే మావయ్య చెప్పింది నిజమనిపిస్తుంది. నేను వికలాంగుడిని, నాకు తెలుసు. నిన్ను ఏ విధంగా సుఖపెట లేను. నేనంటే నీకు గల ప్రేమా, అభిమానాన్ని తెలుసుకొని సంతోషంతో ఉప్పొంగి పోయాను. నిన్ను చూశాక నాబాధ అన్నీ మరిచి పోయాను.

నీసుఖం కోసం శాశ్వతంగా నీకు దూరంగా వెళ్ళిపోదామని వెళ్తున్నాను. నందా, నేను నీ గూర్చి చిన్నప్పటినుండి ఏవో ఆలోచనలు పెట్టుకొని ఆశలు అంతస్తులు కట్టుకున్నాను. భగవంతుడు దయామయుడంటారు. నావిషయంలో మాత్రం ఆయన నిర్దయుడైయ్యాడు.

నందా నీ సుఖసంతోషాలకు మించి నేను కోరేది ఏదీ వుండదని నీవు గుర్తిస్తే చాలు. నీవు కలకాలం సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదిస్తూ ముగిస్తున్నాను.

నీ వివాహ శుభ సందర్భాన పెళ్ళికానుకగా నా ఆస్తి నీకు చెందాలని భగవంతుడిని ప్రార్థిస్తూ నాకేసు రద్దు చేసుకుంటున్నాను.

ఇట్లు
నీబావ
శ్రీధర్.